పుల్వామా అమరవీరులకు నివాళి

ఖానాపూర్, ఫిబ్రవరి 14: పుల్వామ దాడుల్లో అమరులైన వీరజవానులకు భజరంగ్‌దళ్ అధ్వర్యంలో బుధవారం తెలంగాణ చౌరస్తాలో నివాళులర్పించారు. అనంతరం దాడులకు పాల్పడిన ఉగ్రవాదుల చిత్రపటాలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌దళ్ జిల్లా సంయోజక్ కాశవేణి ప్రణయ్, నాయకులు శివగౌడ్, రాజశేఖర్, శ్రీను, సంజయ్, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

దిలావర్‌పూర్ ఫిబ్రవరి 14 : పది విద్యార్థుల వంద శాతం ఉత్తిర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయ బృందం పనిచేయాలని కస్తూర్బీగాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ అపర్ణ తెలిపారు. బుధవారం మండలకేంద్రమైన దిలావర్‌పూర్‌లోని కస్తూర్బీగాంధీ పాఠశాలలో ఉపాధ్యాయులు,10 వతరగతి విద్యార్థులతో కలిసి సమావేశం నిర్వహించి పరీక్షలపై పలు సూచనలు చేశారు. అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదానికి కారణమైన ఒకరికి జైలు

నిర్మల్ చైన్‌గేట్, ఫిబ్రవరి,14: రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు విరిగిపోవడానికి కారణమైన వ్యక్తికి ఆరు నెలల జైలు శిక్షతో రూ. 2500 జరిమానా విధించారు. కోర్టుల సమన్వయ అధికారి సక్రియా నాయక్ తెలిపిన వివరాల మేరకు దిలావర్‌పూర్ మండలం బన్సపల్లి గ్రామానికి చెందిన ఎలిపెద్ది లింగారెడ్డి అక్టోబర్ 2016 సంవత్సరంలో నిర్మల్ కు వచ్చి ఆటోలో ఇంటికి తిరిగి వెళ్తుండగా వడ్డేపల్లి సమీపంలో రాపని ఎల్లయ్య ట్రాక్టర్ నడుపుకుంటూ వచ్చి ఆటోను ఢీకొట్టడంతో ఆటోలో ఉన్న లింగారెడ్డి, డ్రైవర్ ఆజీమ్ తో పాటు పలువురికి గాయాలయ్యాయి. లింగారెడ్డికి రెండు కాళ్లు విరిగాయి. లింగారెడ్డి భార్య పద్మ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్ఐ ఎండీ ఆసీఫ్ కేసు నమోదు చేశారు. నిందితున్ని కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసులో ఏపీపీవో రామకృష్ణ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా నేరం రుజువు కావడంతో మంగళవారం నిర్మల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఆర్. అజయ్‌కుమార్ నిందితుడైన డ్రైవర్ ఎల్లయ్యకు ఆరు నెలల జైలు శిక్ష తో పాటు రూ.2500 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

భైంసా : యజ్ఞం చేస్తున్న భక్తులు

తానూర్ : చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న పుజారి మల్లికార్జున్

ముథోల్ : అక్షరాలు దిద్దుతున్న చిన్నారి

వైభవంగా వసంత పంచమి

• ఆలయాలు, విద్యా సంస్థల్లో సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు • చిన్నారులకు అక్షరాభ్యాసాలు

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 14 : నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు స్థానిక వాసవి, రవి, శాంతినికేతన్, విజయ ఉన్నత పాఠశాల, వేదం, వశిష్ట, అల్ఫోర్స్ పాఠశాలల్లో సరస్వతీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఉపాధ్యాయులు తదితరులున్నారు.

తానూర్, ఫిబ్రవరి, 14 : మండల కేంద్రంలోని వివేకనంద, వాగ్దేవి, ఆర్య భట్ట మండలంలోని భోసి శ్రీసరస్వతీ శిశుమందిరంలో బుధవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివేకానంద పాఠశాలలో శ్రీసరస్వతీ మాత విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. విద్యార్థులకు పుజారి మల్లి కార్జున్ అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద పాఠశాల ప్రిన్సిపాల్ విశాంత్ ఆర్యభట్ట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హన్మాండ్లు, వాగ్దేవి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అరవింద్‌రెడ్డి, సరస్వతీ శిశుమందిర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దత్తాద్రి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ముథోల్, ఫిబ్రవరి, 14 : ముథోల్‌తో పాటు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు చేసి చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులు తదితరులున్నారు.

భైంసా, ఫిబ్రవరి, 14 : పట్టణంలోని సరస్వతీ శిశు మందిర్ గుజిరిగల్లి పాఠశాల, కిసాన్ గల్లిలోని శిశు మందిర్ పాఠశాలలో, శిశు మందిర్ పాఠశాల, వేదం, సర్వేశ్వర, వాసవి, గౌతమి, మేధా, అల్ఫోర్స్, నారాయణ పాఠశాలల్లో బుధవారం వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. బండెల నరేశ్, డా. పోశెట్టి, తోట రాము, శ్రీధర్, నూకల సురేశ్, శివకుమార్, పెరుగు నవీన్, జ్యోతి, శైలజ, రావుల పోశెట్టి, కానోల్ల నరేశ్, ప్రిన్సిపాల్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, కునాల్, రవి, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్, ఫిబ్రవరి 14: ఖానాపూర్ పట్టణంలోని మహాత్మాజ్యోతిబాపూలే, కృష్ణవేణి, ధృవ, లిటిల్‌ఫ్లవర్ పాఠశాలల్లో వసంత పంచమి సందర్భంగా సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు చేసి సామూహిక అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వేశ్వర్, శ్రీనివాస్, ప్రభాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


లోకేశ్వరం : సరస్వతీ మాత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అక్షరాభ్యాసాలు

దస్తురాబాద్,ఫిబ్రవరి 14 : వసంత పంచమి సందర్భంగా మండల కేంద్రంలోని, పలు గ్రామాల్లోని ఆలయాల్లో అర్చకులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పలు పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేశారు. నూతన వాహనాలను కొనుగోలు చేసి పూజలు చేశారు.

సరస్వతీ మాత విగ్రహ ప్రతిష్ఠాపన

లోకేశ్వరం, ఫిబ్రవరి, 14 : లోకేశ్వరం మండలంలోని మన్మద్ గ్రామంలో జడ్పీఎస్ఎస్ పాఠశాలలో 1995-1996 పూర్వ విద్యార్థుల సహకారంతో సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. మోల గ్రామంలో హనుమాన్ ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, ఎంపీపీ లలితా భోజన్న, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్ రావు, మాజీ సర్పంచ్‌లు శేఖర్ రెడ్డి, ముత్త గౌడ్, లక్ష్మణ్ పటేల్, పీఏసీఎస్ డైరెక్టర్ బండి ప్రశాంత్, ఎంఈవో చంద్రకాంత్, ఉపాధ్యాయులు రాజారామ్, 1995-96 పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కుంటాల, ఫిబ్రవరి, 14: మండలంలో సృజన విద్యా నిలయం, శాంతినికేతన్ వాసవి, విజయ సాయి, శ్రీ వాసర, సాయి మోడల్ స్కూల్, వివిధ ప్రభుత్వ పాఠశాల్లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమకాలు ఆకట్టుకున్నాయి.

ఖానాపూర్ : అక్షరాభ్యాసం చేస్తున్న విద్యార్థులు

కుంటాల : సృజన విద్యానిలయంలో పూజలు చేస్తున్న విద్యార్థినులు

నిరల్ అర్బన్ : పూజలు చేస్తున్న పాఠశాల యాజమాన్యం

సీసీరోడ్లు, డ్రైనేజీల పనులు ప్రారంభం

సారంగాపూర్, ఫిబ్రవరి 14 : మండలంలోని జామ్ గ్రామంలో ఇందిరమ్మకాలనీలో రూ.15 లక్షలు, ఆలూర్ గ్రామంలో రూ. 19 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీరోడ్లు, డ్రైనేజీ పనులకు బుదవారం ఎంపీటీసీ మహిపాల్ వనజ, నాయకులు తోట భోజన్న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కరిపె విలాస్, వార్డు సభ్యులు తిరుమలచారి, నాయకులు నరేశ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

సేవాలాల్ జయంత్యుత్సవాలకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

కడెం,ఫిబ్రవరి 14 : సంత్ సేవాలాల్ మహారాజ్ 285 జయంత్యువాల కార్యక్రమంలో పాల్గొనాలని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జుని ఆహ్వానించారు. బుధవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ నెల 21 జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఉత్సవాలలో పాల్గొనాలని కోరారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కిషన్ నాయక్, రాజేశ్ నాయక్, జాదవ్ వెంకట్రావ్, గోవింద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను ఆహ్వానిస్తున్న ఉత్సవ కమిటీ నాయకులు

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మాట్లాడుతున్న ఎంపీ సోయం బాపురావు

భైంసా, ఫిబ్రవరి, 14 : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎంపీ సోయం బాపురావు అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్ఎస్ కాటన్ ఫ్యాక్టరీలో ముథోల్ నియోజకవర్గ అసెంబ్లీ ప్రవాస్ యోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రధాని మోడీ సర్కారు అందిస్తున్న వివిధ పథకాలు పేదలకు అందేలా చూడాలన్నారు. ప్రవాస్ యోజనలో భాగంగా ఫిబ్రవరి 20న బాసర జ్ఞాన సరస్వతీ మందిరంలో పూజలు చేసి బస్ యాత్ర ప్రారంభిస్తామని, బాసర నుంచి ముథోల్ వరకు యాత్ర ఉంటుందన్నారు. అనంతరం భైంసాలో బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామారావు పటేల్, బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు అంజు కుమార్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, బస్సు యాత్ర ప్రముఖ్ రావుల రాంనాథ్, నారాయణ రెడ్డి, తాడేవార్ సాయి నాథ్, పడిపెల్లి గంగాధర్, రమేశ్, భీంరావు, భైంసా మండల ఎంపీపీ రజాక్, మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్ తదితరులు ఉన్నారు.

మోడీ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 14 : పదేళ్ల నరేంద్ర మోడీ పాలనలో దేశ ప్రజలకు ఒరిగిందేమీ లేదని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ.నరేందర్ అన్నారు. బుధవారం నిర్మల్ పట్టణంలో ఆయన మాట్లాడుతూ...ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బంద్‌కు పీడీఎస్‌యూ, ఏఐఎస్‌యఫ్, ఎస్‌యఫ్ఐ వామపక్ష విద్యార్థి సంఘాలు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని అన్నారు. నరేంద్రమోడీ పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ పెట్టుబడిదారులకు దారాదత్తం చేస్తున్నారని, మరో వైపు విద్యావ్యవస్థను పూర్తి గా ప్రైవేటీకరణ చేసేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు మహేందర్, కైలాష్, దిగంబర్, రాజారామ్, ప్రవీణ్ తదితరులున్నారు.

దవాఖానలో సిబ్బంది లేక ఇబ్బందులు

ఒకే బెడ్‌పై చికిత్స పొందుతున్న ఇద్దరు రోగులు

నర్సాపూర్ జీ, ఫిబ్రవరి 14 : మండల కేంద్రంలో 30 పడకల దవాఖానకు బుధవారం మండల కేంద్రానికి చెందిన ఓ బాలుడు టైఫాయిడ్‌తో బాధపడుతూ వచ్చాడు. బెడ్‌లు లేవని సిబ్బంది చెప్పడంతో రోగి కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటి అంతస్తులో బెడ్‌లు ఖాళీగా ఉన్నప్పటికీ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఒకే బెడ్‌పై ఇద్దరిని పడుకోబెట్టి చికిత్స అందించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దవాఖానలో ఏ డాక్టర్ ఎప్పుడు వస్తాడో తెలియడం లేదని తెలిపారు. సిబ్బందిని కొరత కారణంగానే మొదటి అంతస్తులో చికిత్సలు చేయడం లేదని దవాఖాన బాధ్యులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మెరుగైన వైద్య సేవ లందించేలా చూడాలని రోగులు కోరుతున్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

సంతాన సాఫల్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసా, ఫిబ్రవరి, 14 : వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఆరాధన హాస్పిటల్‌లో సంతాన సాఫల్య కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. ఆయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్, సాంవ్లీ రమేశ్, సోలంకి భీంరావు, డా. రాజారెడ్డి, డా. స్నేహా రెడ్డి, తదితరులు ఉన్నారు.

తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వైకుంఠధామం నిర్మాణం

వైకుంఠ ధామం వద్ద శంకర్, కిసాన్ గల్లీ వాసులు

భైంసా, ఫిబ్రవరి, 14 : పట్టణంలోని కిసాన్ గల్లిలో బాజనోల్ల శంకర్ వారి అమ్మనాన్న జ్ఞాపకార్థం శ్మశాన వాటికలో వైకుంఠధామం నిర్మించారు. బుధవారం వసంత పంచమి సందర్భంగా ప్రారంభించారు. మున్ముందు మరిని సేవా కార్యక్రమాలు చేపడుతానని శంకర్ తెలిపారు. ఆయన వెంట కిసాన్ గల్లి వాసులు తదితరులు ఉన్నారు.

శాంతి భద్రతలకు సహకరించాలి

భైంసా రూరల్ సీఐ ఎం. శ్రీనివాస్

కుంటాల పీఎస్‌లో సీఐ ఎం. శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న పోలీసులు

కుంటాల, ఫిబ్రవరి, 14: మండలంలోని ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని నూతన భైంసా రూరల్ సీఐ ఎం. శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన కుంటాల పోలీస్‌స్టేషన్ సందర్శించి మండలం పరిస్థితిని ఎస్ఐ హన్మాండ్లును అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. సీఐని పోలీస్ స్టేషన్ సిబ్బంది సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు, సిబ్బంది లఉన్నారు.

మద్యం తాగి వాహనాలు నడుపవద్దు

భైంసా, ఫిబ్రవరి, 14 : మద్యం సేవించి వాహనాలు నడపరాదని పట్టణ సీఐ రాజారెడ్డి అన్నారు. పట్టణంలోని రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా జీపీ లడ్డా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీటు బెల్టును సైతం పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

భైంసా : మాట్లాడుతున్న పట్టణ సీఐ రాజారెడ్డి

కనుల పండువగా నాగమ్మ ఆలయ వార్షికోత్సవం

లడ్డూ ప్రసాదాన్ని అందజేస్తున్న సభ్యులు

మామడ, ఫిబ్రవరి 14 : మండలంలోని పొన్కల్ శ్రీనాగదేవత ఆలయ 20వ వార్షికోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. నేరడిగొండ శ్రీకాంత్ బృందంచే భజన సంకీర్తనలతో పాటు పొన్కల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఆలయ, గ్రామాభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. నాగదేవత లడ్డు ప్రసాదం వేలం నిర్వహించగా చందారం గ్రామానికి చెందిన నవీన్‌రెడ్డి రూ.8,600 లకు దక్కించుకున్నారు. నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి సతీమణి కవితారెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గురిజాల గంగయ్య, ఎంపీటీసీలు బంగ్లారాధ, కొండ్ర భాగ్య లక్ష్మి, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

స్థలం కొనుగోలుకు విరాళం

కుంటాల, ఫిబ్రవరి, 14 : బాసరలో మున్నురుకాపు వసతి గృహం, అన్నదాన సత్రం కొనుగోలుకు మండలంలోని ఓలా మున్నురుకాపు సంఘం మంగళవారం రూ. 41 వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు రోల్ల రమేశ్, ఓలా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు నాలం సాయన్న, తాలుకా కార్యవర్గ సభ్యుడు ముజిగే ప్రవీణ్, భైంసా ఏఎంసీ చైర్మన్ పిప్పెర కృష్ణ, అంబకంటి సంఘం అధ్యక్షుడు తుల సాగర్, వెంకటేశ్, చిన్నన్న, రాజేశ్వర్,రాములు, తదితరులున్నారు.


పూజలు చేస్తున్న వేద పండితులు

ఘనంగా కోటి కుంకుమార్చన

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి,14: నిర్మల్ పట్టణంలోని బంగల్‌పేట్ కాలనీలోగల రాజ శ్యామల పీఠంలో కోటి కుంకుమార్చన పూజ కార్యక్రమాన్ని బుధవారం 11 వేల మంది మహిళలతో ఘనంగా నిర్వహించారు. ఈ కుంకుమార్చనకు నిర్మల్ జిల్లాతో పాటు చుట్టూ పక్కల జిల్లాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు కుంకుమార్చన పూజ సామగ్రి, చీరలను ఉచితంగా అందించారు. అనంతరం పలు ఆధ్యాత్మిక ప్రవచనాలను శివయోగి కృష్ణారెడ్డి స్వామి బోధించారు.

కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

డీపీవోకు సన్మానం

డీపీవో శ్రీనివాస్‌ను అభినందిస్తున్న ఉద్యోగులు

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 14 : జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌ను బుధవారం కార్యాలయం ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. బుధవారం కలెక్టరేట్‌లోని డీపీవో కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించిన ఆయన జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్‌ను కలిసి పూష్ప గుచ్చం అందించారు. డీపీవో ఆదిలాబాద్ నుంచి బదిలీపై వచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీవో రమేశ్ ఉద్యోగులు ఉన్నారు.

సారంగాపూర్ ఎంపీడీవోగా లక్ష్మీకాంత్‌రావు బాధ్యతల స్వీకరణ

సారంగాపూర్, ఫిబ్రవరి 14 : మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం నూతన ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రావు పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీడీవోగా పని చేసిన సరోజ బదిలీపై మంచిర్యాల జిల్లాకు వెళ్లారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఎంపీడీవోగా పని చేసిన లక్ష్మీకాంత్‌రావు బదిలీపై వచ్చారు. ఎంపీడీవోను కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఇందులో సూపరింటెండెంట్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సాయినాథ్, జూనియర్ అసిస్టెంట్ నారాయణసింగ్, టైపిస్టు దినేశ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తానూర్ ఇన్‌చార్జి ఎంపీడీవోగా మోహన్‌సింగ్

తానూర్, ఫిబ్రవరి, 14 : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీవోగా పనిచేసిన మోహన్‌సింగ్ బుధవారం ఇన్‌చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన శ్రీనివాస్‌రావు నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలానికి బదిలీపై వెళ్లారు. ఇన్‌చార్జి ఎంపీడీవో బాధ్యతలు చేపట్టిన మోహన్‌సింగ్‌కు మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.

దిలావర్‌పూర్ ఎంపీడీవోగా బాధ్యతల స్వీకరణ

సారంగాపూర్, ఫిబ్రవరి 14 : దిలావర్‌పూర్ మండల ఎంపీడీవోగా అరుణారాణి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మంచిర్యాల జిల్లా నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన అరుణారాణిని కార్యాలయ సిబ్బంది సన్మానించారు.

దస్తురాబాద్ ఎంపీడీవోగా రమేశ్

దస్తురాబాద్,ఫిబ్రవరి 14 : మండల ఎంపీడీవోగా విధులు నిర్వహించిన విజయ్ భాస్కర్‌రెడ్డి నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలానికి బదిలీ కాగా బుధవారం నూతన ఎంపీడీవోగా కె.రమేశ్ బాద్యతలను స్వీకరించారు. ఆదిలాబాద్ జిల్లా నార్నుల్ ఎంపీడీవో రమేశ్ బదిలీపై ఒక్కడికి వచ్చారు. రమేశ్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సంతపూరి శారదాశ్రీనివాస్, ఎంపీవో అనిల్ కుమార్, సూపరింటెండెంట్ గోపాల్ కిషన్, ఏపీవో రవి ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పెంబి ఎంపీడీవోగా రమాకాంత్

పెంబి, ఫిబ్రవరి 14: పెంబి నూతన ఎంపీడీవోగా బీ రమాకాంత్ ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఎంపీవో రత్నాకర్ రావుతో పాటు ఆయనకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

కడెం ఎంపీడీవోగా అరుణ

కడెం, ఫిబ్రవరి 14 : కడెం ఎంపీడీవోగా విధులు నిర్వహించిన వెంకటేశ్వర్లు బదిలీ అయ్యారు. బుధవారం ఆయన స్థానంలో కడెం ఎంపీడీవోగా అరుణ బాధ్యతలను స్వీకరించారు. అంతకుముందు అధికారులు,సిబ్బంది స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

లక్షణచాంద తహసీల్దార్‌గా జానకి

లక్షణచాంద, ఫిబ్రవరి 14 : మండల తహసీల్దార్‌గా జానకి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన శ్రీలత బదిలీపై నిజామాబాద్ జిల్లాకు వెళ్లారు. ఆమె స్థానంలో కామారెడ్డి జిల్లా గాంధారీ మండలంలో తహసీల్దార్‌గా పనిచేసిన జానకి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా జానకికి కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

దస్తురాబాద్ తహసీల్దార్‌గా సర్ఫరాజ్ నవాజ్

దస్తురాబాద్,ఫిబ్రవరి 14 : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండల తహసీల్దార్‌గా బుధవారం ఎంఏ సర్ఫరాజ్ నవాజ్ బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎండీ జాకీర్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఆఫీస్ అటాచ్ కాగా, మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ ఎంఏ షరఫ రాజ్ నవాజ్ బదిలీపై ఇక్కడి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గంగన్న,సిబ్బంది, తదితరులు ఉన్నారు.

మామడ తహసీల్దార్ జీ సుధాకర్

మామడ, ఫిబ్రవరి14 : మామడ నూతన తహసీల్దార్‌గా జీ సుధాకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు ఇక్కడ పనిచేసిన సర్ఫరాజ్ నవాజ్ దస్తూరాబాద్ మండలానికి బదిలీపై వెళ్లగా కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలంలో పనిచేస్తున్న జీ సుధాకర్ మామడకు బదిలీపై వచ్చారు. కార్యాలయ సిబ్బంది నూతన తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ఎంపీడీవోగా సుశీల్‌రెడ్డి

మామడ ఎంపీడీవోగా వీ సుశ